TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 160 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.04.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నాలుగు బిల్లులకు రాష్ట్ర శాసనసభ శనివారం ఆమోదం తెలిపింది. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలులేకుండా ఉన్న పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ మంత్రి సీతక్క ప్రవేశ పెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఆ నిబంధనను శాసనసభ ఎత్తేసింది. అయితే ఈ ప్రతిపాదనను బీజేపీ సభ్యులు వెంకటరమాణారెడ్డి, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు వ్యతిరేకించారు. జనాభా నియంత్రణ కోసం యువత స్వీయ నియంత్రణ పాటిస్తున్నారనీ, ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలని సూచించారు. రాజకీయ వెసులుబాటు కోసం ఇలా చేయడం సరైందికాదని బీజేపీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ చట్టంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జనాభా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ లేదని మంత్రి సీతక్క చెప్పారు. దక్షణాది రాష్ట్రాల్లో నియంత్రణ పాటించడంతో కొంత జనాభా తగ్గిందన్నారు. ఆర్థిక వనరులకు అనుగుణంగా జనాభా పెంచుకోవాలని సూచించారు.కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఏడువేల మంది జూనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్స్‌ను క్రమబద్ధీకరిస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బిల్లును ఏకగ్రీవంగా శాసనసభ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఆశాలు,



అంగన్‌వాడీ, మల్టీపర్పస్, విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. తెలంగాణ ఉద్యమకారులు, పాటల రచయిత, కవి అందెశ్రీ కుమారుడికి విద్యా శాఖలో డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బిల్లును శాసనసభ ఆమోదించింది. ఈ సందర్భం గా తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పోషించిన పాత్ర, కవి, రచయితగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వనపర్తి జిల్లాలో జైన్ తిరుమలాపురం అనే గ్రామానికి ఉన్న చారిత్రాత్మక నేపథ్యం రీత్యా జయన్న తిరుమలాపురంగా పేరు మార్చుతూ మంత్రి సీతక్క ప్రవేశ పెట్టిన బిల్లును ఆమోదించారు. మూడు గ్రామాల పేర్లు మార్చాలంటూ ఎమ్మెల్యేల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## ‘కాళేశ్వరం’పై ఉన్న శ్రద్ధ పాలమూరుపై లేదు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన శ్రద్ధ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై పెట్టలేదని రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కేవలం 30శాతం నిధులను మాత్రమే ఖర్చుపెట్టి అన్యాయం చేశారని నిరసన తెలిపారు. శాసనసభలో స్పీకర్ జి ప్రసాద్‌కుమార్ అనుమతి మేరకు శనివారం కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ సర్కారు 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని గుర్తు చేశారు.

‘కాళేశ్వరంపై రూ. 90 వేల కోట్లు ఖర్చు చేశారనీ, పాలమూరుపై కేవలం రూ.27 వేల కోట్లు మాత్రమే వెచ్చించినట్టు తెలిపారు. కాళేశ్వరం నుంచి రోజుకు మూడు టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచి, పాలమూరులో మాత్రం 1.5 టీఎంసీకి తగ్గించారనీ అన్నారు. ప్రాణహిత-చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారనీ, జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేదని తెలిపారు. రూ. 7469.26 కోట్లు ఖర్చు చేస్తే కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పూర్తయ్యేవని మంత్రి ఉత్తమ్ అన్నారు.

అక్రమంగా ఏపీకి తరలింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి అక్రమంగా నీటిని తరలిస్తుంటే గత బీఆర్ఎస్ సర్కారు చూస్తూ కూర్చున్నదని మంత్రి విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలను అంగీకరించి కేసీఆర్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని గుర్తు చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం తెలంగాణకు అధిక వాటా రావాల్సి ఉందనీ, మేంవచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించామని వివరించారు. ఒక్క టీఎంసీనే కాదు.. నీటిచుక్కనూ కూడా వదులుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు తెలంగాణకు కీలకం

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు త్వరలో వెలువడనుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. తాను స్వయంగా ట్రిబ్యునల్ వాదనలకు హాజరవుతున్నాననీ, కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 72 శాతం వరకు నీటి కేటాయింపులు వస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తెలంగా ణకు అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. మొత్తం 814 టీఎంసీల కృష్ణా నీళ్లను తెలంగాణ, ఏపీకి న్యాయంగా కేటాయించాలని కోరారు.

బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు

నదీజలాల విషయంలో తెలంగాణ హక్కులు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించేందుకు సభలో లఘు చర్చ ఏర్పాటు చేసినట్టు వివరించారు.

ఇలాంటి కీలక అంశంపై చర్చ జరిగే సమయంలో బీఆర్ఎస్ సభకు గైర్హాజరవడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. నదీ జలాల అంశంపై ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సైతం పాల్గొన్నారు.

## పేదలు ఆత్మగౌరవంతో బతకడమే మా లక్ష్యం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. శనివారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గృహవినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాజకీయ పార్టీలు, వర్గాలకు అతీతంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని వివరించారు. గృహజ్యోతి పథకం కోసం కొత్తగా అర్హత ఉన్న వారూ ఎంపీడీవో కార్యాల యంలో ప్రజాపాలన అధికారులను కలిసి దరఖాస్తు చేయొచ్చని సూచించారు. పాతవారు వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా 1.15 కోట్ల కుటుంబాలుంటే 52,82,498 కుటుంబాలు లబ్ధిపొం దుతున్నాయని వివరించారు. గృహజ్యోతి పథకం కింద ఇప్పటి వరకు రూ.3,593 కోట్లు ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించామని చెప్పారు.

కొత్త రేషన్‌కార్డు వచ్చిన వారికి వర్తింపజేయాలి : మధుసూదన్‌రెడ్డి

గృహజ్యోతి పథకంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ సభ్యుడు జి మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగా రేషన్‌కార్డులు తీసుకున్న వారికి, కిరాయి ఇంటి నుంచి సొంతింటికి మారిన వారికి ఈ పథకాన్ని



వర్తింపజేయాలని సూచించారు. కాంగ్రెస్ సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గృహజ్యోతి వెబ్‌సైట్ 365 రోజులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దానం నాగేందర్ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో రెండు కోట్ల వరకు జనాభా ఉంటే గృహజ్యోతి లబ్ధిదారులు మాత్రం ఆరు లక్షల కుటుంబాలే ఉన్నాయని అన్నారు. పేదలకు జీవనాధారంగా ఈ పథకం వర్తింపజేయడం లేదని చెప్పారు. గృహజ్యోతి పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతోందని కాంగ్రెస్ సభ్యులు నాగరాజు, ఆది శ్రీనివాస్ అన్నారు.

## కేసీఆరే దోషి...ప్రాజెక్టులకు మరణ-శాసనం రాసింది ఆయనే

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమే..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తారా’ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. ‘దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయనూ’ అని సీఎం భావోద్వేగంతో చెప్పారు. ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.

శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ‘నీళ్లు-నిజాలు’ అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలోకాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.

బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.

శాసననసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

రూ.55 వేల కోట్ల కోసమే

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జూరాల వద్ద ప్రారంభించాల్సిన దాన్ని, శ్రీశైలం వరకు పొడిగించటం వెనుక పెద్ద కతే ఉందని సీఎం ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లతో కలిసి రూ.55 వేల కోట్లను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇలాంటి స్కెచ్‌ను వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన దుర్మార్గం వల్ల ఆ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరారూ నీరివ్వలేదని విమర్శించారు. ‘పాలమూరు-రంగారెడ్డి’ అనేది కేవలం తాగునీటి కోసం ఉద్దేశించి తప్ప సాగునీటి ప్రాజెక్టు కాదంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి సుప్రీంకోర్టు దాకా గగ్గోలు పెట్టింది బీఆర్ఎస్ నేతలు, ఆనాటి సీఎం కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. వారు చేసిన ఈ నిర్వాకం వల్ల ఎన్జీటీ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎత్తున పెనాల్టీలు విధించిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌కు సాగునీటిని ఇవ్వాలి, అక్కడకు పరిశ్రమలు రప్పించాలనే ఉద్దేశమే కేసీఆర్‌కు లేదని దుయ్యబట్టారు. అందువల్లే పాలమూరు-రంగారెడ్డిని పక్కనబెట్టారని విమర్శించారు.

బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి దామోదర

ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం.. స్పీకర్ అనుమతితో వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.. ప్రయివేటు యూనివర్సిటీల బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను సోమవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ‘నీటిపారుదల’ పై అవగాహన లేదు: కేటీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:సర్వ భ్రష్ట ప్రభుత్వానికి నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. “శాసనసభలో సీఎం మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో కొత్త పన్ను..బైక్ కొంటే రూ. 2 వేలు, కార్లకు రూ. 5 వేలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో కొత్త వాహనాలు కొనుగోలుపై అదనపు ట్యాక్స్ విధించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీ సెస్ ను వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇకపై మన రాష్ట్రంలోనూ ఈ పన్ను వసూలు చేస్తామని ఆయన అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. కొత్త ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, కార్లకు రూ.5 వేలు, లారీల (హెవీ వెహికల్స్)కు రూ.10 వేల చొప్పున రోడ్ సేఫ్టీ సెస్ వసూలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రోడ్డు భద్రత కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేందుకే ఈ సెస్ విధిస్తున్నామని, ఇది కేవలం కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అయితే, ఈ పన్ను నుంచి ఆటోలు, ట్రాక్టర్ ట్రైలర్లకు మినహాయింపు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గొప్పవి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





కలెక్టర్ ను సన్మానిస్తున్న అధికారులు

నిర్మల్ జిల్లా జనవరి 3 అమృత్ తెలంగాణ ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ ఉన్నతి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని అన్నారు. తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బాలికలు పాఠశాలను మానివేయకుండా ఉండేలా ఉపాధ్యాయులు పర్యకేక్షణ ఉంచాలని అన్నారు. బాల్యవివాహాలని నిర్మూలించేలా ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాలికల అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ గోడ ప్రతులను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. టిజిఆర్ఎస్ జెసి సోఫీనగర్ విద్యార్థిని శ్రీజ తాను గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించారు. విద్యార్థి ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఇటీవలి కేజీబీవీ నిర్మల్ విద్యార్థిని నక్షత్ర అంతర్జాతీయ ఆస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అవడంతో, విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, బిసి సంఘ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 2002 తో, ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



అడిషనల్ కలెక్టర్ కిషోర్ బాబు,



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ జనవరి 3 అమృత్ తెలంగాణ ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్రత వలన ఓటర్ల జాబితాపై అధికారులతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ విసిలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2002 లో చేసిన ఎస్ఐఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎస్ఐఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు 41 శాతం పూర్తయిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఐఆర్ 2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఆయా అధికారులకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పని చేయాలని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యలను నిర్దేశించుకోని , ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతుండగా పట్టుకున్న ఎస్సై గణేష్.....

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్ల మాడ గ్రామంలో ముందస్తు సమాచారం మేరకు గ్రామ శివారులో జూదం ఆడుతున్న (6) గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి నగదు 9,090/- మరియు ఐదు (5) మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఎస్సై గణేష్. వారిపై కేసు నమోదు చేయడం జరిగింది

# రోడ్డ ప్రమాదంలోలి మృతిలిచెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన : బుద్ధ అంబేద్కర్ హైడల్ ప్రొటెక్షన్ కం ఫైనాన్స్ సొసైటీ సభ్యులు

నిర్మల్ జిల్లా తానూర్ జనవరి 3 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని బోల్సా గ్రామ నివాసి గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాసక్ అరవింద్, జోహారే తండ్రి గౌతమ్, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, అధర్య పడొదన్ని చెప్పి, ప్రభుత్వ పరంగా రావలసిన ఆర్థిక సహకారాల కు ఆడంకులు వస్తే మేమున్నామని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు అదేవిధంగా

మాజీ ఏమ్మెల్యే విట్టల్ రెడ్డి,నీ పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో బుద్దా అంబెద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమ్ ఫైనాన్స్ సొసైటీంలి సభ్యులు అద్వకేట్ దేవిదాస్ హస్డే, గిరిధర్ జంగ్మె, లక్ష్మణ్ హోట్టేరావు, దాసరి రాజారాం, మంత్రి సాయన్న, ధనే శ్రీరాములు, చాంద్రామ్ జంగ్మె, గంగాధర్ ఉమ్డే, బాగుట నర్సయ్య, ముత్యం కంబ్లె, మగ్గిడి గంగన్న తదితరులు పాల్గొన్నాము,



మృతుడి బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

# బూరుగుపల్లితండకు బస్సులిసౌకర్యం కల్పించండి.. నిర్మల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ అరుణ్ లాల్....



నిర్మల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బూరుగుపల్లి తండాకు బస్సు నడపాలని సర్పంచ్ అరుణ్ లాల్, శనివారం నిర్మల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించడం జరిగింది గొల్ల మడ వరకు బస్సు సౌకర్యం ఉంది అక్కడినుండి బూరుగుపల్లి వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో రాత్రి సమయంలో గ్రామానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని గొల్లమడ లో బస్సు దిగి బూరుగుపల్లి తండాకు వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల కాలినడక నడవాల్సి వస్తుందని మా యొక్క బూరుగుపల్లి తండా జనాభా 3,000 వరకు

ఉంటుందని మాకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సచిన్, ఉత్తమ్, జీవన్, కృష్ణ, రవి, అంకుష్ ప్రేమ్, రమేష్, పాల్గొన్నారు

# పలు బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించిన నారాయణరావు పాటిల్





బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా బాసర జనవరి 3 అమృత్ తెలంగాణ బాసర మండలంలోని సావర్గం కౌటలి గ్రామాలలో ఇటీవల స్వర్గస్తులైన ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ్ పటేల్లి వారితోపాటు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, బాసర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మమ్మాయి రమేష్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, జాడే శ్రీనివాస్, బాసర బ్లాక్ అధ్యక్షులు సేవాదళ్,

మరియు ఆత్మరామ్, నారాయణ్, బాబు పాటిల్, సాహెబ్ రావు పాటిల్ బాలాజీ పాటిల్ మోహన్ రావు పాటిల్ దిగంబర్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి: రవాణాశాఖ అధికారులు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం)లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు, వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకుంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు హరింద్ర కుమార్, నిహారిక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ. వకీల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రవాణా, పోలీస్, మెడికల్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించి, ప్రమాద రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ బాధ్యతగా మెలగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజేశ్వర్ అన్నారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని బీపీఆర్ పబ్లిక్ స్కూల్‌లో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంఅబశ్రీశ్రీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవసరంపై విద్యార్థులతో వ్యాస రచన, ఉపన్యాసం, రంగోలి, నాటికలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేటప్పుడు సీటు బెల్టు ఉపయోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, ఇది చట్టరీత్యా నేరమై ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సెక్టోరల్ అధికారి తిరుపతి, మండల విద్యాశాఖ అధికారి బిక్కు, మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాస్, ప్రదీప్, శ్వేత, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆదర్శం - తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: అదనపు కలెక్టర్ శ్యామలాదేవి








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని స్థానిక విద్యానగర్ ఎస్సి వసతి గృహంలో ఏర్పాటు చేసిన వేడుకలకు అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో పూలే దంపతులు, డా. బి.ఆర్.అంబెడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో షెడ్యూలు కుల అభివద్ధి శాఖ అధికారిని బి. సునీత, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఏవో వర్ణ, కలెక్టరేట్, సహాయ సంఘిక సంక్షమ అధికారీ నారాయణ రెడ్డి, నర్సింగ్, అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన దేగామ సర్పంచ్ దుర్వ దేవు బాయి లక్ష్మణ్

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన దుర్వ దేవుబాయి లక్ష్మణ్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు మరియు సబితా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనిల్ జాదవ్ నాయకత్వాన్ని బలపరచాలని, అభివృద్ధి ఎమ్మెల్యే తోనే సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని, పార్టీ అధికారంలోకి రాగానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.



# రైతులతో అసెంబ్లీకి పాదయాత్ర శాసనసభ్యులు పాయల్ శంకర్



హైదరాబాదులో రైతులతో ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలోని కోర్టా చంకా ప్రాజెక్టు పరిధిలో ఉన్న పిప్పల్కోటీ రిజర్వాయర్ విషయంలో రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే తెలిపారు. ఈ రిజర్వాయర్ కోసం 2018లో సుమారు 1,200 ఎకరాల భూమి సేకరించగా, ఇప్పటివరకు కేవలం 180 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించారు. మిగిలిన భూములు ఇచ్చిన రైతులు ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నిర్మాణ పనులు పూర్తయ్యినా ఇప్పటికీ నీటి పంపిణీ ప్రారంభం కాలేదు, దీంతో భూములు కోల్పోయిన రైతులు మరియు కమాండ్ ఏరియాలోని రైతులు నష్టపోతున్నారు. రైతుల భూములతో నిర్మించిన ప్రాజెక్టులో కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చి రైతులను విస్మరించడం తగదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంటనే పెండింగ్ పరిహారం విడుదల చేసి, మిగిలిన పనులు పూర్తి చేసి నీటి పంపిణీ ప్రారంభించాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతులతో కలిసి

పాదయాత్రగా వెళ్లాలనుకుంటే, పోలీసులు అడ్డుకోవడం దారుణం. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. రైతుల గొంతును నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే ఆపాలి" అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే అన్నారు.

# గోదూర్ శాంతినికేతన్ స్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సావిత్రిబాయి పూలే జీవితశీ నేటి తరానికి ఆదర్శశీ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జనవరి 3 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలోని శాంతినికేతన్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు జయంతి సందర్భంగా పిల్లలు సావిత్రిబాయి పూలే వేషధారణలో టీచరుగా పాఠాలు బోధించి చిన్నారులు అలరించారు. ఇట్టి వేడుకలు ప్రతి జనవరి 3 రోజున మా శాంతినికేతన్ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలేను మననం చేస్తూ ఆమె చేసిన త్యాగాలను, సేవలను కొనియాడుతూ, ఆదర్శవంతమైన జీవితానికి తప్పకుండా గుర్తింపు లభిస్తుంది దానికి నిదర్శనమే సావిత్రిబాయి పూలే జన్మదినశీ రాష్ట్ర ప్రభుత్వము గుర్తించడమే అని పిల్లలకు వివరించారు ఆ త్యాగశీలి మహాతల్లి 1831 జనవరి 3న జన్మించి నేటికి 195 సంవత్సరాలు అవుతుంది . ఇలా పేరు కోసం కాకుండా ఆమె సమాజ సేవకు ఒక సంఘసంస్కర్తగా ఒక టీచర్ గా స్త్రీల కొరకై ,విద్య కొరకై అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఎందరినో విద్యావంతులను చేసిన ఆమెకు నేటికి గుర్తింపు లభించడం ఆనందదాయకమని ఆమె జీవితాన్ని నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని మీ పని లోపల మీరు క్రమశిక్షణతో శ్రద్ధతో అంకితభావంతో చదివితే మీకు కూడా తప్పకుండా సరి అయిన తగిన గుర్తింపు లభిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ భూరం నారాయణ పిల్లలకు వివరించారు, ఇట్టి కార్యక్రమంలో నూతన పాత ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు .విద్యార్థిని విద్యార్థులకు స్వీటు పంపిణీ చేశారు టీచర్లు సుజాత సంతోష గీత వనిత జోషిక నికిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితాలో తప్పులు సవరించాలనీ ఆర్డీవోకు వినతి పత్రం




జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 03:మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులున్నాయని, వాటిని సవరించాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు–రాజూ రాజు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO) Aoకు వినతిపత్రం శనివారం సమర్పించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, అధికారులు రూపొందించిన జాబితాలో ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండాల్సిన ఓటర్లు పట్టణంలోకి వచ్చారని, దీనిపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో 48 వార్డులుండగా, వాటిని 50కి పెంచి, హద్దులు నిర్ణయించి తుది నోటిఫికేషన్ ఇచ్చారని పేర్కొన్నారు.

# కల్లెడ గ్రామంలో పర్యటించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి

## తల్లి,దండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సాయం. మంచి విద్యను అందిస్తా అని హామీ.







జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ జనవరి 03: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో పర్యటించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవల తల్లిదండ్రులు మరణించిన చిన్నారులను కలిసి ఆర్థిక సహాయం అందించారు పిల్లలని హాస్టల్ లో ఉంచి మంచి విద్యను అందించే విదంగా చొరవ తీసుకుంటా అని అన్నారు పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏ అవసరం ఉన్న నా దగ్గరకు రావాలి అని అన్నారు అనంతరంకల్లెడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షమ పథకాలు అమలులో వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.అర్హత అనుగుణంగా స్యాచురేషన్ ప్రాతిపదికన రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేయాలి సంక్షమ కార్యక్రమాల అన్నింటిలో గృహ నిర్మాణ కార్యక్రమం ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం అని చెప్పక తప్పదు నిరుపేద వర్గాలకు పెన్షన్ సౌకర్యం ఎంత ప్రాధాన్యత సంతరించుకుంటదో గృహ నిర్మాణం అనేది శాశ్వతంగా నిలబడే కార్యక్రమం నిర్మాణాత్మకంగా నిలబడే కార్యక్రమం కాబట్టి గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు ప్రభుత్వం కానీ గ్రామాలలో ఒక్క ఇల్లు కట్టలేదు ప్రచార ఆర్భాటాలు తప్ప అప్పుడు ఎన్నికలలో 3 లక్షల రూపాయల మంజూరు పత్రాలు ఇచ్చారు కానీ ఎక్కడ ఒక ఇల్లు కట్టలేదు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి నిరుపేద వర్గాలను వారి అర్హతలకు అనుగుణంగా రాజకీయ జోక్యం లేకుండా గుర్తించి 5 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం చేయడం గొప్ప కార్యక్రమం సంక్షమ కార్యక్రమాలు అమలులోపల వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు 2004 , 2009 మధ్యకాలంలో వారు అమలు చేసిన సంక్షమ కార్యక్రమాలు ఏవి అయిన స్యాచురేషన్ ప్రాతిపదికన అమలు చేశారు పెన్షన్ కార్యక్రమం కానీ కళ్యాణ లక్ష్మి కానీ ఇతర ఏ కార్యక్రమం అయిన జాప్యం లేకుండా స్యాచురేషన్ ప్రాతిపదికన అమలు కావాలి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇల్లు లేని వారికి ఎవరైనా రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అర్హత ప్రాతిపదికన ఇల్లు కట్టుకోవడానికి మంజూరు ఇచ్చారు ఏ కార్యక్రమమైనా స్యాచురేషన్ ప్రాతిపదికన అర్హత ప్రాతిపదికన అమలు చేయబడ్డప్పుడే సత్ఫలితాలు ఇస్తాయి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా అర్హత ప్రాతిపదికన రాజకీయ నాయకుల జోక్యం లేకుండా నిరుపేదలకు అర్హత అనుగుణంగా స్యాచురేషన్ ప్రాతిపదికన ఇంటి మంజూరు లభించే విదంగా చొరవ తీసుకొంటా మన దగ్గర ఉత్తర తెలంగాణ ప్రాంతం బీడీ కార్మికులు ఆడబిడ్డలు ఎక్కువ సంఖ్యలో ఉంటారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని మద్యం సీజ్: మక్తల్ ఎస్ఐ




మక్తల్: అమృత్ తెలంగాణ: మక్తల్ పోలీసు స్టేషన్ పరిధిలో దాసారిపల్లి గ్రామ శివారులోని ఎన్హెచ్ఉ167 జాతీయ రహదారి పక్కన గల శ్రీ సాయి బాలాజీ దాబా ఫ్యామిలీ రెస్టారెంట్ లో అనుమతులు లేకుండా తంబెళ్ళ రాజశేఖర్ (30) విక్రయిస్తున్నాడనే సమాచారం అందిందని తెలిపారు. ఈ క్రమంలో దాబాపై శనివారం తనిఖీలు చేపట్టి 6 కింగ్‌ఫిషర్ బీర్ బాటిళ్లను పట్టుకొని సీజ్ చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయించినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని ఆయన కోరారు.

# మహిళలకు చదువు నేర్పిన తల్లి సావిత్రిబాయి పూలే

మిడ్జిల్ : అమృత్ తెలంగాణ:మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సమాజాన్ని ప్రశ్నించే ధైర్యం సామాజిక దురాచారాలను ఎండగట్టి మహిళను చైతన్యం చేశారని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఎదగాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు లకు మిడ్జిల్ వార్డు మెంబర్ మంజుల రూ.5000 అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, సర్పంచ్ శంకర్ ఉప సర్పంచ, వార్డు మెంబర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుండి కోరుట్ల రాజ్ సస్పెండ్.


భారతీయ జనత పార్టీ
పట్టణశాఖ, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా.
బొడ్ల రమేష్
BJP పట్టణ అధ్యక్షులు
సెల్: 9849865776, 7891440424
rameshbodla1479@gmail.com
Date: 3-1-2026

కోరుట్ల రాజ్ కుమార్ బిజెపి సభ్యత్వం నుండి సస్పెండ్.

జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీ రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల ప్రకారం పట్టణానికి చెందిన కోరుట్ల రాజకుమార్ ను పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేస్తూ తొలగిస్తున్నట్లు బిజెపి మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు శ్రీ బొడ్ల రమేష్ ప్రకటించారు. ఆయనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన వ్యక్తిగతంగా జరిగిన వ్యవహారంలో బిజెపికి ఎటువంటి సంబంధం లేదని అలాంటి వాటిని కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు ఆయనకు బిజెపిలో ఎటువంటి పదవులు లేవని పేర్కొన్నారు

ఇట్లు
B. Ramesh
బొడ్ల రమేష్
BJP పట్టణ అధ్యక్షులు
మెటుపల్లి

అమృత్ తెలంగాణ:మెట్ పల్లి బిజెపి పార్టీ నుండి కోరుట్ల రాజ్ ను సస్పెన్షన్ చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు. జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుండి కోరుట్ల రాజ్ కు బిజెపి కీ ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

## జగిత్యాల వైద్యుడికి జాతీయ స్థాయి గౌరవం.



జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 03: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ భీమనాతి శంకర్ ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. జీ బ్రదర్స్ పబ్లిషర్స్ ద్వారా 2026 సంవత్సరానికి విడుదల కానున్న వైద్య గ్రంథం మెడిసిన్ అప్‌డేట్లో ఆయన రచించిన ఃశ్వాసకోశ ఉబ్బసం వ్యాధులు ఉ ఆధునిక చికిత్స పద్ధతులుః అనే వ్యాసం ప్రచురితమైంది. ఈ వ్యాసంలో శ్వాసకోశ సంబంధిత వ్యాధుల చికిత్సలో తాజా వైద్య పరిజ్ఞానం, ఆధునిక విధానాలను వివరించారు. ఈ గ్రంథాన్ని ఈ నెల 29న పాట్నాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఫిజీషియన్ల సదస్సులో ఆవిష్కరించనున్నారు. డా. శంకర్ వ్యాసం వైద్య విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

## ఖాందేవ్ ఆలయాన్ని సందర్శించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నార్నూర్: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం నార్నూర్ మండలంలో ఉన్న ఖాందేవ్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఖాందేవ్ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొడసం వంశానికి చెందిన ఆడపడుచు సంప్రదాయ కార్యక్రమమైన 'నూనె మొక్కు' కార్యక్రమంలో సుగుణక్క పాల్గొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు సమాజ ఐక్యతకు పునాది అని పేర్కొంటూ, ఇటువంటి ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఖాందేవ్ జాతర ఆదివాసీల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఈ పవిత్ర వేడుకలను ప్రభుత్వం మరింత ప్రోత్సహించేలా కృషి చేస్తామని సుగుణక్క తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ కావేరి,ఆలయ చైర్మన్ తొడసం సోంజీ,సార్ మెడీ మెస్రం దుర్గు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకండె దేవరావు, మాజీ జెడ్పిటిసి బ్రిడ్జిల్లాల్,మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్,మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్,దాదరలి,జాకిరుల్ల, దస్తగిరి,బానోత్ ప్రణీత,కటోడాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణితంలో దిట్ట,గణిత మేధావిని అభినందించిన జిల్లా ఎస్పీ.

**కానిస్టేబుల్ కుమార్తె జరిషా మెహ్జిన్ జిల్లాస్థాయి విజ్ఞాన మేళా లో మొదటి బహుమతి సాధించింది.**
**గణిత శాస్త్రం నందు ‹పారడాక్సెస్› విషయంలో సాధించిన మొదటి బహుమతి.**
**ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీఖున జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థిని.**
**అభినందించిన జిల్లా ఎస్పీ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వాదం.**




అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి డిసెంబర్ 19, 20 తారీకులలో ఆదిలాబాద్ జిల్లా నందు జరిగిన విద్యార్థినీ విద్యార్థుల విజ్ఞానవేల ప్రదర్శనలో ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయం నందు విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఎండి మజీద్ అహ్మద్ కుమార్త జరిషా మెహ్జిన్ గణిత శాస్త్రం నందు పారడాక్సెస్ అనే విషయంలో మొదటి బహుమతిని సాధించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ విద్యార్థిని ఆహ్వానించి పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు. పోలీసు కుటుంబం పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉన్నత చదువులను అభ్యసించాలని జిల్లా ఎస్పీ నిరంతరం సిబ్బందికి తెలియజేస్తూ ఉంటారు. అందులో భాగంగానే ఈ విద్యార్థి ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీఖు వరకు కామారెడ్డి నందు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి బహుమతులను సాధించాలని ఆశీర్వదించారు. స్థానిక ప్రైవేట్ పాఠశాల నందు ఎనిమిదవ తరగతి అభ్యసిస్తున్న ఈ విద్యార్థిని చక్కటి ప్రదర్శనను ప్రదర్శించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగమాధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మాల సంక్షమ సంఘం భవనం యందు శ్రీమతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.మాల సంక్షమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ స్త్రీలకు విద్యను అందించుటకు పాటు శ్రీ జాతికి చాలా ఉపయోగం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో,ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ ,గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న గౌరవ సలహాదారులు సింగర్ అశోక్ , మేదర్ స్వామి, చంటి రవి , చిలక పొచ్చన్న మరియు బీసీ సంఘం నాయకులు రమణాచారి పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో సావిత్రి యొక్క గొప్పతనం గురించి అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి వారి సేవలను గొప్పతనాన్ని గుర్తుచేసుకొని కొనియాడడం జరిగింది



## జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట.

## టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహి టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.




## చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు.




## నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిదంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com